గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటు అభ్యర్థించిన పార్టీ శ్రేణులు



ఇల్లంతకుంట: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మానకొండూర్ రూరల్, నవంబర్ 6: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి, మండలంలోని శ్రీనివాస్‌నగర్, గంగిపల్లి, ముంజంపల్లి, వన్నారం, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో..

గన్నేరువరం, నవంబర్ 6: మండలంలోని ఖాసీంపేట, గన్నేరువరం గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్

కేశవపట్నంలో రసమయికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు చంద్రారెడ్డి, బూర వెంకటేశ్వర్, సుధాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట, నవంబర్ 6: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తరపున పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంతోపాటు నర్సక్కపేట, జవారుపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచ్ సాదుల్, ఎంసీసీ డైరెక్టర్ బాబు, నాయకులు కూనబోయిన బాలరాజు, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, నాగరాజు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

శంకరపట్నంలో..

శంకరపట్నం, నవంబర్ 6: మండలంలోని కేశవపట్నం, చింతలపల్లి, మొలంగూర్, గద్దపాక, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికోట రమేశ్, సర్పంచుల ఫోరం మండల చైర్మన్ సంజీవరెడ్డి, విండో చైర్మన్ గుర్రాల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ హన్మంతు, మాజీ సర్పంచ్ మోత్కూరి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు మేకల కుమార్, బొజ్జ కోటి లింగం, గుర్రం శ్రీకాంత్, మహేందర్, పార్థసారథి, తిరుపతి, లక్ష్మణ్, మహిళలు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: శ్రీనివాస్‌నగర్‌లో కూరగాయలు తూకం వేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాలుగో రోజు ఒక్క నామినేషన్ దాఖలు

మానకొండూర్ రూరల్, నవంబర్ 6: మానకొండూర్ శాసనసభ నియోజకవర్గానికి నాలుగో రోజు సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు నామినేషన్ వేశారని రిటర్నింగ్ అధికారి కే లక్ష్మీకిరణ్ తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

తిమ్మాపూర్, నవంబర్ 6: విద్యార్థులు నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందించుకోవాలని ఆర్డినో సెన్సార్ నిపుణుడు మల్లేశం సూచించారు. సోమవారం మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ యూసింగ్ ఆర్డినో' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆర్డినో సెన్సార్ నిపుణుడు మల్లేశం.. ఆర్డినో ప్రాముఖ్యత, సెన్సార్స్, డీసీ మోటార్స్, ఎల్‌సీడీ డిస్‌ప్లే తదితర అంశాలపై విపులంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్‌వోడీ డాక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గన్నేరువరం, నవంబర్6: మండల వ్యాప్తంగా సోమవారం ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జిలు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

గన్నేరువరం, నవంబర్ 6: మండలంలోని హన్మాజిపల్లి అంగన్‌వాడీ -1 కేంద్రంలో సోమవారం ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రత్ సుల్తానా, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ రజియా బేగం, అంగన్‌వాడీ టీచర్లు పి. హేమలత, మచ్చమ్మ, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 6: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌ఫెస్ట్‌లో మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. పాటల పోటీలో షేర్‌ఖాన్ (9వ తరగతి) ప్రథమ, క్విజ్ పోటీలో జి. రిత్విక్ కారుణ్య (ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం) ద్వితీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రాక్టర్ల యజమానులు

వీణవంక, నవంబర్ 6: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసారపు రాజేంద్రసాద్, ఉపాధ్యక్షుడు నీల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు దాడ సమ్మయ్య, గెల్లు కొమురయ్య, ప్రధానకార్యదర్శి ముష్కు శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

18 మంది బైండోవర్

శంకరపట్నం, నవంబర్ 6: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం 18 మందిని బైండోవర్ చేసినట్లు కేశవపట్నం ఏఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అంబాల్‌పూర్, మెట్‌పల్లి, కాచాపూర్ గ్రామాలకు చెందిన 16 మంది గుడుంబా తయారీదారులతో పాటు ఆముదాలపల్లి, కొత్తగట్టు గ్రామాలకు చెందిన ఇద్దరు రాజకీయ నాయకులను ముందస్తు చర్యగా తహసీల్దార్ అనుపమ ఎదుట బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.

బాల్యమిత్రుల ఔదార్యం

బాబు కుటుంబానికి నగదు అందజేస్తున్న బాల్య మిత్రులు

మానకొండూర్, నవంబర్ 6: మండల కేంద్రానికి చెందిన వేముల బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని బాబు బాల్య మిత్రులు (స్థానిక బాలుర ఉన్నత పాఠశాల 1995-96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు) పరామర్శించారు. రూ.25 వేల ఆర్థిక సాయం అందజేసి ఔదార్యాన్ని చాటారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు జక్కం రమేశ్, సిరిపురం సంపత్, ఎన్ నరేందర్, డీ సతీశ్, గసిగంటి సంపత్, రొడ్డ అంజయ్య, కూన తిరుపతి, కే బాబు, డీ లక్ష్మణ్, ఎం గోపి ఉన్నారు.

ఎంజేపీని సందర్శించిన సంక్షేమ శాఖ అధికారులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 6: హుజూరాబాద్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంజేపీలో వసతులు అన్ని సక్రమంగా ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై అవగాహన కలిపించారు. ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీడీపీవో భాగ్యలక్ష్మి, డీసీపీవో శాంత, పీవోఎన్ఐసీ తిరుపతి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ప్రిన్సిపాల్ మీనాక్షి, పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

అయుబ్‌కు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

మానకొండూర్, నవంబర్ 6: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడై మానకొండూర్ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ అయూబ్(అష్ణు) సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అయూబ్‌కు, జీవీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్, గట్టుదుద్దెనపల్లి సర్పంచులు రొడ్డ పృథ్వీరాజ్, దేవా సతీశ్‌రెడ్డి, నాయకులు పిట్టల మధు, నెల్లి మురళి, బోడ రాజశేఖర్, దుబ్బాసి అవినాష్, సంపత్‌రెడ్డి, ఖలీల్, శాంసన్, అమీరుల్లాఖాన్, నరేశ్, సునీల్, టింకు, పిండి సందీప్, తాళ్లపెల్లి రాము, బాలకృష్ణ, తడ్కపెల్లి నారాయణ, ఎరవేణి చందు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడిగా సతీశ్

మానకొండూర్, నవంబర్ 6: బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడిగా ఊటూర్ గ్రామానికి చెందిన నక్క సతీశ్ నియమితులయ్యారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు సతీశ్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఊటూర్ పీఏసీఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్ ఎనగందుల సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సతీశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్